ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపు

బేగంపేట ఎయిర్‌పోర్టులో ముమ్మరంగా తనిఖీలు

బేగంపేట, జూన్ 24: బేగంపేట ఎయిర్‌పోర్టులోని వాష్‌రూంలో ఉన్న పైపులైన్‌లో బాంబు పెట్టినట్టు సోమవారం మెయిల్ ద్వారా పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఉత్తర మండలం పరిధిలోని పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు. బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో కూడా పోలీస్ అధికారులు, బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలతో వెళ్లి తనిఖీలు చేపట్టారు. బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ నేతృత్వంలో ఇన్‌స్పెక్టర్ రామయ్య ఆధ్వర్యంలో సిబ్బంది హుటాహుటిన బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో తనిఖీలు నిర్వహించారు. వీరితో పాటు కేంద్ర బలగాలు కూడా ఈ తనిఖీల్లో పాల్గొన్నాయి. ఎయిర్‌పోర్ట్‌లోని పార్కింగ్ స్థలం, రన్‌వేలు, సిబ్బంది విధులు నిర్వహించే కార్యాలయాలు.. ఇలా ప్రతిచోట తనిఖీలు చేపట్టామని పోలీస్ అధికారులు తెలిపారు. ఎక్కడ బాంబు లేదని నిర్ధారించిన అనంతరం అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఎయిర్ పోర్ట్ అని ఎక్కడా సమాచారం లేదని, అలర్ట్‌లో భాగంగా బేగంపేట ఎయిర్‌పోర్ట్‌లో తనిఖీలు చేశామని పోలీసులు తెలిపారు.

మూడు గంటలైనా స్పందన లేదు

1912కు ఫిర్యాదు చేసినా కరెంట్ ఇవ్వలేదు

కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్

జూబ్లీహిల్స్, జూన్ 24: నగరంలోని గోల్కొండ చౌరస్తాలో ఆదివారం రాత్రి 3 గంటలపాటు కరెంట్ సరఫరా ఆగిపోగా.. 1912 నంబర్‌కు కాల్ చేసినా సరైన స్పందన లేదంటూ కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు. ఫోన్ చేసిన 3 గంటల తరువాత కూడా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించలేదని.. విద్యుత్ శాఖ కనీసం స్పందించక పోవడం శోచనీయమన్నారు.

మరిన్ని సీసీ కెమెరాలు..

జూబ్లీహిల్స్: ఆర్టీఏ కార్యాలయంలో దళారుల ప్రమేయంతో వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని జేటీసీ రమేశ్ తెలిపారు. ఆర్టీఏ సేవలు అవసరమున్న వ్యక్తులనే కార్యాలయంలోకి అనుమతిస్తామన్నారు.

చిరుత కోసం బోన్లు ఏర్పాటు

శంషాబాద్ రూరల్ : ఘాన్సీమియాగూడలో చిరుత కలకలంపై అటవీ శాఖ అధికారులు సోమవారం స్పందించారు. ఆదివారం గ్రామంలోని కుక్కలపై దాడి జరిగింది. చిరుత పులి దాడి చేసినట్టు గ్రామస్తులు అనుమానిస్తూ అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం సాయంత్రం అధికారులు స్పందించారు. గ్రామ పరిధిలోని రెండు చోట్ల బోన్లను ఏర్పాటు చేసినట్లు ఫారెస్టు డిప్యూటీ రెంజ్ అధికారి మహ్మద్ అర్షద్ అమీద్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, శ్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-333884

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-334237

HOME TUITIONS

★Walk-in-Interview for Home Tutors, School Teachers, Lecturers all Subjects @ Uppal Zone, Part Time/Full Time. DESU Educational Academy. 9701004500. NT-339521

GRE/IELTS - హోం ట్యూషన్స్

★అమెరికా వెళ్లాలనుకునే విద్యార్థులకు వారి ఇంటి వద్దనే SAT/GRE/IELTS కోచింగ్ - 30 సం॥ల అనుభవం కలిగిన ట్రైనర్‌చే ఇంగ్లీష్ & మ్యాథ్స్ చెప్పబడును. Abroad Avenues. Ph: 7337553535. NT-333702

CHITS

★కపిల్ చిట్స్ (Since 44 Years)లో 10, 25, 30 లక్షలు, 50 లక్షలు & 1 కోటి రూపాయల చిట్స్ కలవు. వేకెంట్ చిట్స్ కలవు. ఫోన్: 8464919899. NT-333891

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

★ఒమేగా హోంకేర్: వంట/ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-327737

PLOT FOR SALE

★బీబీనగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ప్లాట్లు 75% లోన్‌తో/రామగిరి దగ్గర్లో DTCP & ఫాం ప్లాట్లు EMIతో కలవు. 9666703666. NT-320396

★101 Acres: HMDA & DTCP Approved Premium Villa & Commercial Plots 16,500 to 22,000 @ Srisailam Road / Maheshwaram & Sagar Road. Ph: 9900043444 / 9966632101. NT-325809

★FOXCONN Estates 25 Acers HMDA Villa Plots with Club House, Nr. Kongara Collectorate & Foxconn @ Eliminedu. Loans avail. 9676948961. NT-333873

PLOT FOR SALE

★వరంగల్ హైవే, భువనగిరి బైపాస్ ఆనుకుని వివేరా హోటల్‌కి అతి సమీపంలో HMDA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్స్ కలవు. ఆల్ డెవలప్‌మెంట్స్, Spot రిజిస్ట్రేషన్, Bank Loan available. Ph: 9989032598. NT-3959

★VIJ హైవేకు చౌటుప్పల్ మున్సిపాలిటీలో 50 ఎకరాల HMDA & RERA ప్లాట్లు కలవు & ఇబ్రహీంపట్నం టౌన్‌కి దగ్గరలో BDL కంపెనీ ప్రక్కన 100 ఫీట్స్ రోడ్‌కు ప్లాట్లు కలవు. Ph: 9989032598. NT-333858

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో HMDA ప్లాట్లు తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. బీబీనగర్ & భువనగిరి వద్ద HMDA ప్లాట్లు కలవు. 9704695889, 9505980640. NT-333886

★గజం: 2,500/-కే విజయవాడ హైవే నార్కట్‌పల్లి దగ్గర 4 లైన్స్ రోడ్డు ప్రక్కన ఫామ్ ల్యాండ్ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, ఫామ్ హౌస్, ఎర్రచందనం & పండ్ల మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్స్ కలవు. సంప్ర: 9666695886. NT-326005

FLAT FOR SALE

★కమర్షియల్ 2BHK, 1129 Sft., వెంకటాద్రి థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-333892

HOUSE FOR SALE

★Triplex Villas @ Kompally, just 100m away from Main Road, BUA 3200 Sft., Ground + 2 + Pent House, 4BHK, Home Theater, Gym, 2 Car Parkings: 7989823139, 9866809090. NT-327849

★వరంగల్ హైవే @ ఆలేరు టౌన్‌కి అతి సమీపంలో DTCP అప్రూవ్డ్ TLp No. 232/2022/H కేవలం @ 17.90 లక్షలకే indp ఇల్లు కట్టుకోవడానికి అనుకూలమైన స్థలం. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9030751733. NT-333878

WANTED

jobs Apply Now!

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-016

★అర్జెంట్‌గా సెక్యూరిటీ గార్డ్, వార్డ్ బాయ్స్, ఆయాస్ కావలెను. M/F, D/N స్పాట్ జాయినింగ్, ఎల్.బి.నగర్, హస్తినాపురం, బి.ఎన్.రెడ్డి నగర్, వనస్థలిపురం ఏరియాలలో. 8106220510, 8367511960. NT-326008

★Hyd.లోని ప్రముఖ లోన్స్ ఆఫీస్ నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. కొత్తపేట, దిల్‌సుఖ్‌నగర్. సంప్రదించండి సెల్: 9030913251. NTW-5960

★Wanted Executives for Command Control Centre in our Balanagar Unit. Graduate Male Candidates with or without Experience with Good Computer Skills are Required. Interested Candidates please Call: 9949252870 / 9059971185. NT-24

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవం కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339520

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పని చేయుటకు సిబ్బంది కావలెను. *Sales Executives-20 Nos.: Salary + Incentives. *Sales Managers-10 Nos.: Salary + Incentives. *Tele Callers-05 Nos.: Salary + Incentives. Call me: 7842229101, 6303886898. NT-333707

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగిన సిబ్బంది కావలెను. ME / MM / SMM / AGM మీరు పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉత్తమ అవకాశం మేము Ph: 9000333325ని సపోర్ట్ చేస్తాము. NT-339516

CHANGE OF NAME

★I, MANDAKINI SHINDE, W/o. Prabhakar Rao, Aged about 52 years, Occupation: Housewife, R/o. H.No. 2-6-256, Behind Shivalayam, Jaipuri Colony, Nagole, Uppal Mandal, Medchal-Malkajgiri Dist., TS-500 068. Change My Name from JYOTHI SHINDE To MANDAKINI SHINDE W/o. Prabhakar Rao for all purposes. NT-326009

★I, EEGA GIRI BABU, S/o. Eega Mallesha, R/o. H.No. 3-11, Kismathpur (V), Rajendranagar (M), RR Dist., TS, that My Daughter Name in all Certificates her Name is written as EEGA SAI DEEKSHITHA, which is spelling mistake. Now I Changed My Daughter Name as EEGA DEEKSHITHA. NT-325922

★I, JYOTHI SHINDE, W/o. Prabhakar Rao Shinde, R/o. H.No. 2-6-256, Behind Shivalayam Committee Hall, Jaipuri Colony, Nagole, Hyderabad-500 068, have Changed My Name to MANDAKINI SHINDE. NT-35783

★I, MARAJ FATIMA, W/o. Sirajuddin, Passport No: K4143390, R/o. 19-2-369, 218, CSRT, Opp: Govt. Hospital, Chandulal Baradari, Bahadurpura, Hyderabad-500 064. Changed My Name as MEHRAJ FATIMA. NT-MBNR

★I, MCVS VIDYABHARGAVI, W/o. Dinakar Kasturi, R/o. 8/119, Phase-5, HIG, Opp. KPHB Colony, Kukatpally, Hyderabad-85 have Changed My Name to MUNAMARTHI VIDYA BHARGAVI for all purposes. NT-11286

★I, Mr. Md. AYAAS, S/o. Mr. Md. Chand Pasha (Aadhaar No. 533319246088), H.No. 11-198, Sanjay Gandhi Nagar, Gajularamaram, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist., Hyderabad-55, have Changed My Name from MD. IYAZ (Wrong Name) to Md. AYAAS (Correct Name) for all future purposes. NT-339524

★I, DAYA SUNEELA MATTA, D/o. Varadendra Rao Matta, R/o. Ampt, Hyd-073. Hereby inform that I am Changed My Name as NEELA DAYAW MATTA for all Records. NT-325922

★I, UMAMAHESWARA RAO BANDHAKAVI, S/o. Sachidananda Murthy Bandhakavi, Previously Called UMAMAHESWARA RAO BANDAKAVI, Occ: Retd. Bank Officer, R/o. H.No. 13-137, Rd. No. 4, Mallikarjuna Nagar, Near Community Hall, Badangpet, RR (D)-58, TS, have Changed My Name and Called as UMAMAHESWARA RAO BANDHAKAVI for all purpose. NT-326010

★I, BANDHAKAVI PADMAVATHI, W/o. Umamaheswara Rao Bandhakavi, previously Called BANDHAKAVI PADMAVATI, Occ: Retd. AGM BSNL, R/o. H.No. 13-137, Rd.No. 4, Mallikarjun Nagar, Badangpet (Vill), Balapur (M), RR (D)-58, TS, have Changed My Name and Called as BANDHAKAVI PADMAVATHI for all purpose. NT-326010

LOST

★I, AZMATH ULLAH, S/o. Zaitullah Ansari, R/o. H.No. 16-9-438-D, Old Malakpet, Hyderabad, Telangana, have Lost Documents: 1) Passport No. R5938091, 2) Uzair Ullah (Son) P.No. V4072720, 3) SSC Memo bearing Regd. No. 0130461, 4) Intermediate Memo, Regd. No. 062751346 and other Diploma Certificates also while shifting My home from Misrigunj to Malakpet. If found, 8328365721. NT-97729

★I, Smt. S.JAYANTHI, W/o. S Jairaj, R/o. 16-2-751/8/39/4, Karan Bagh, Saidabad, Hyderabad-500 059. I have Lost Sale Deed Register Document No. 252 of 1962, while I was traveling from Secunderabad to Narayanaguda. If found, pls. Call me: 7032036695. NT-325852

★I, ANNE ARAVIND BABU, S/o. Anne Chandra Shekhar, Resident of J202, Aparna Cyber Zon, Nallagandla, Hyderabad-500 019. Lost My Original Sale Deed Document (Link) No. 8729/2017, Dated 19/08/2017, Registered at Serilingampally SRO, at My Residence on Date 23/6/2024. If found, please Call: 8142466611. NT-325922

నమస్తే

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, 40-1-483, 1వ & 5వ ఫ్లోర్, కృష్ణకాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్ Cell: 9848077857

సికింద్రాబాద్ : 9182777202 | అమీర్‌పేట్, పంజాగుట్ట : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
ఉప్పల్, తార్నాక : 9182777806 | ఎల్.బి.నగర్, సంతోష్‌నగర్ : 9182777204
మల్కాజిగిరి, ఈసీఐఎల్ : 9182777125 | ఎల్.బి.నగర్, భువనగిరి : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఆఫీసర్ పరీక్ష.. 2.30గంటల ఆలస్యం

అధికారుల నిర్లక్ష్యం... పనిచేయని కంప్యూటర్లు, సర్వర్లు

రీ షెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన అధికారులు

సైదాబాద్, జూన్ 24: హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నియామకాల కోసం టీజీపీఎస్సీ సోమవారం నిర్వహించిన పోటీ పరీక్షలు అధికారుల నిర్లక్ష్యంతో ఆలస్యంగా ప్రారంభం కావడంతో అభ్యర్థుల తల్లిండ్రులు, బంధువులు నిరసన తెలిపారు. సైదాబాద్ మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాల కేంద్రం వద్ద చేపట్టిన నిరసనకు మద్దతుగా ఆందోళన చేపట్టిన బీజేవైఎం నాయకులను సైదాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కావాల్సిన టీజీపీఎస్సీ పోటీ పరీక్ష.. కంప్యూటర్లు, సర్వర్లు మొరాయించడంతో రెండున్నర గంటలు ఆలస్యంగా మొదలైంది. దీంతో అభ్యర్థులు అయోమయానికి గురయ్యారు. ఒకే పరీక్షా కేంద్రంలోని కొన్ని గదుల్లో పరీక్ష సజావుగా కొనసాగగా, మరికొన్ని గదుల్లో సర్వర్లు సతాయించడంతో అభ్యర్థుల తల్లిదండ్రులు, బంధువులు కలిసి పరీక్షా కేంద్రం బయట ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న బీజేవైఎం నాయకులు పరీక్షా కేంద్రానికి వచ్చి.. వారికి మద్దతుగా నిలిచారు. దీంతో పోలీసులు ఆందోళన చేపట్టిన బీజేవైఎం నాయకులు రమణ సింగ్, దినేశ్ గౌలిక్, ఆశీష్ గౌలికర్ తదితరులను అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సౌత్‌ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ స్వామి, సైదాబాద్ డివిజన్ ఏసీపీ వెంకన్న నాయక్, ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్ పరీక్షా కేంద్రం వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేసి తగిన చర్యలు చేపట్టారు.

- టీజీపీఎస్సీ తరపున పోటీ పరీక్షను నిర్వహిస్తున్న టీసీఎస్ సంస్థ సిబ్బంది నిర్లక్ష్యంతో సాంకేతిక సమస్య ఏర్పడిందని తెలిసింది. మాతృశ్రీ ఇంజినీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రంలో ఏర్పడ్డ సాంకేతిక లోపం సమాచారం అధికారులకు తెలియడంతో ఈ పరీక్ష కేంద్రంలో ఆన్‌లైన్ పరీక్ష రాయని అభ్యర్థులందరికీ రీ షెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించి, సంస్థ వైబ్‌సైట్‌లో సమాచారాన్ని ఉన్నతాధికారులు పొందుపర్చడంతో ఆందోళన విరమింపజేశారు.

సైదాబాద్ మాతృశ్రీ ఇంజినీరింగ్ కాలేజ వద్ద ఆందోళన వ్యక్తం చేస్తున్న బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

మేడ్చల్‌లోనూ 45 నిమిషాలు ...

మేడ్చల్, జూన్ 24 : హాస్టల్ సంక్షేమ అధికారి పరీక్ష నిర్వహణలో ఆలస్యం కావడంతో అభ్యర్థులు ఆందోళనకు దిగారు. మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో ఈ ఘటన జరిగింది. టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో సోమవారం హాస్టల్ సంక్షేమ అధికారి పరీక్ష నిర్వహణకు మైసమ్మగూడలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల్లో కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన ఈ పరీక్ష పేపరు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, పేపర్- 2 మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగాల్సి ఉంది. అయితే ఆన్‌లైన్‌లో సమస్య తలెత్తడంతో దాదాపు 45 నిమిషాలకు పైగా ఆలస్యమైంది. దీంతో అభ్యర్థులు ఆందోళనకు దిగారు. పేపరు- 2 పరీక్ష 5 గంటలకు ముగియాల్సి ఉండగా.. 6 గంటల వరకు జరిగింది.

ఘట్‌కేసర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు మహేశ్ హత్య

తీవ్రంగా కొట్టి హత్యచేసి.. పూడ్చివేత

నిందితుల ఇంటి వద్ద బాధితుల ఆందోళన

ఘట్‌కేసర్, జూన్ 24: ఘట్‌కేసర్ మాజీ ఎంపీటీసీ గడ్డం మహేశ్ దారుణ హత్యకు గురయ్యాడు. ఘట్‌కేసర్‌కు చెందిన ప్రవీణ్, చిన్న కలిసి మహేశ్‌ను తామే హత్య చేసినట్లు తెలిపి ఆదివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. పోలీసుల కథనం ప్రకారం.. ఘట్‌కేసర్ సమీపంలో ఓ ప్లాట్ విషయంలో తలెత్తిన వివాదంతో చిన్న, ప్రవీణ్‌తోపాటు మరో నలుగురు కలిసి గడ్డం మహేశ్‌ను హత్య చేశారు. అనంతరం ఘట్‌కేసర్ సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్ద జేసీబీతో గోయితీసి శవాన్ని పూడ్చివేశారు. సోమవారం ఏసీపీ చక్రపాణి ఆధ్వర్యంలో పోలీసులు ఎమ్మార్వో రజిని సమక్షంలో శవాన్ని బయటకు తీసి, పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మహేశ్ కనిపించడం లేదని ఈ నెల 17న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టగా.. ఈ ఘోరం బయటపడింది.

న్యాయం జరిగేలా చూస్తాం..

మహేశ్ హత్యకు కారకులైన వ్యక్తుల ఇంటి వద్ద మృతుడి కుటుంబ సభ్యులు బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఘట్‌కేసర్ సీఐ సైదులు, పోచారం సీఐ రాజు కలిసి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఎలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

జల్సాలకు అలవాటు పడి..

సెల్‌ఫోన్లు, బైక్‌లను చోరీ చేస్తున్న మైనర్లు

ముగ్గురి అరెస్టు .. జువైనల్ హోంకు తరలింపు

హిమాయత్‌నగర్, జూన్24: జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లను తస్కరించి తప్పించుకుని తిరుగుతున్న ముగ్గురిని (మైనర్లు) పోలీసులు అరెస్టు చేసి, జువైనల్ హోంకు తరలించారు. ఈ ఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. సోమవారం నారాయణగూడ పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుల్తాన్‌బజార్ ఏసీపీ కె.శంకర్, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, డీఎస్సై వెంకటేశ్‌తో కలిసి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సైదాబాద్ ప్రాంతానికి చెందిన ఈ ముగ్గురు మైనర్లు జల్సాలకు అలవాటు పడి గంజాయి, మద్యం సేవించేందుకు చోరీలు చేయడం మొదలు పెట్టారు. కాగా, రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌కు చెందిన సంతోష్ ఆటో డ్రైవర్. ఈ నెల 21న హిమాయత్‌నగర్‌లోని మలబార్ గోల్డ్ దుకాణం సమీపంలో ఆటో పార్కింగ్ చేసి చేతిలో సెల్‌ఫోన్ పట్టుకుని కూర్చున్నాడు. చోరీ చేసిన ద్విచక్ర వాహనంపై ఈ ముగ్గురు మైనర్లు సంతోష్ వద్దకు వెళ్లారు. అతడి చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌ను లాక్కొని పారిపోయారు. సంతోష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్లైం పోలీసులు కేసు నమోదు చేసుకుని ఘటనా స్థలంలో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నారాయణగూడ వైఎంసీఏ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఈ ముగ్గురు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. ఈ ముగ్గురు నిందితులు పాత నేరస్తులను తేలింది. గతంలో కూడా జైలుకు వెళ్లి వచ్చారు. అయినా బుద్ధి మారలేదు. ఈ ముఠా బైక్‌లను అపహరించడంతో పాటు పార్కింగ్ చేసిన వాహనాల నుంచి పెట్రోల్‌ను కూడా దొంగిలించి చోరీ చేసిన వాహనాలపై దర్జాగా తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారు. దొంగలించిన సొత్తును విక్రయించగా వచ్చిన సొమ్ముతో జల్సాలు చేశారు. వీరి వద్ద నుంచి ఒక సెల్‌ఫోన్, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని జువైనల్ హోంకు తరలించినట్లు ఏసీపీ తెలిపారు. డీఎస్సై వెంకటేశ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్

బాలికతో అసభ్య ప్రవర్తన.. ఐదేండ్ల జైలు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, జూన్ 24(నమస్తే తెలంగాణ): ఒంటరిగా ఉన్న బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడు మల్లికార్జున్(46)కు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ.. బాధిత బాలికకు లక్ష పరిహారం అందించాలని న్యాయ సేవా సంస్థను ఆదేశిస్తూ రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు తీర్పునిచ్చింది. అదనపు పీపీ సునీత కథనం ప్రకారం.. గుర్రంగూడ, పంచాయతీరాజ్‌నగర్ చెందిన బాలిక తల్లి ప్రైవేట్ పాఠశాలలో టీచర్. వీరి ఇంటికి సమీపంలోనే ఉండే నిందితుడు బాలిక తల్లితో 2018లో అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో మల్లికార్జున్‌పై మీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి వారి కుటుంబంపై కక్ష పెంచుకున్న మల్లికార్జున్ 2019, జనవరిలో వారి ఇంటి వద్దకు వెళ్లి 6వ తరగతి చదువుతున్న బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. జరిగిన ఉదంతాన్ని బాలిక తల్లితో చెప్పడంతో మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు మల్లికార్జున్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడికి శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

కత్తులతో దాడులు

13 మందిపై కేసులు.. 8 మంది అరెస్టు

సిటీబ్యూరో, జూన్ 24 (నమస్తే తెలంగాణ): ప్రత్యర్థి వర్గానికి సమాచారాన్ని చేరవేస్తున్నాడనే అనుమానంతో ఒక వ్యక్తిపై కత్తులతో దాడి చేసిన ఘటనలో 13 మందిపై దక్షిణ మండలం పోలీసులు కేసులు నమోదు చేసి, 8 మందిని అరెస్టు చేశారు. మరో ఐదుగురు పరారీలో ఉన్నారు. సోమవారం డీసీపీ స్నేహా మెహ్రాన్ కేసు వివరాలను వెల్లడించారు. శాలిబండ పీఎస్ పరిధిలో ఈ నెల 18న అర్ధరాత్రి పాతబస్తీకి చెందిన అసద్, హుస్సేన్ పాషా అలియాస్ అషు, సుభాన్ కలిసి ఒక వ్యక్తిని హత్యచేశారు. ఆ తరువాత నిందితులు కాలాపత్తర్‌లోని మహ్మద్ డైరీ ఫామ్ ప్రాంతంలో ఉన్న అశ్వక్ అలియాస్ చోటా అశ్వక్, జఫర్ నివాసానికి ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తమకు సంబంధించిన సమాచారాన్ని అసద్ ప్రత్యర్థి అయిన అశ్వక్‌కు చేరవేస్తున్నట్లు వారిని నిలదీసి కత్తులతో బెదిరించారు. దీనికి ప్రతీకార చర్యగా చోటా అశ్వక్, జఫర్ మరో 11 మందితో కలిసి ఈ నెల 19వ తేదీ తెల్లవారుజాము హుస్సేన్ పాషా అలియాస్ అషు సోదరుడైన మహ్మద్ పాషాపై దాడి సి హత్యాయత్నానికి దిగారు. బాధితుడి ద్విచక్ర వాహనాన్ని కూడా ధ్వంసం చేశారు. బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. 8 మందిని అరెస్టు చేశారు. మరో ఐదుగురు నిందితులు పరారీలో ఉన్నారని డీసీపీ తెలిపారు.

కోరి-కొండాపూర్ రూట్లో ఏసీ బస్సులు

సిటీబ్యూరో, జూన్ 24 (నమస్తే తెలంగాణ): కోఠి నుంచి కొండాపూర్ వెళ్లే మార్గంలో కొత్తగా ఎల్లక్ట్రిక్ ఏసీ బస్సులను తెలంగాణ ఆర్టీసీ ప్రవేశపెట్టింది. 127కే వెళ్లే లక్డీకాపూల్, మాసాబ్ ట్యాంక్, పెద్దమ్మ టెంపుల్, మాదాపూర్, హైటెక్ సిటీ, కొత్తగూడ, కొండాపూర్ వరకు వెళ్లే ఈ మార్గంలో ఏసీ బస్సులు అందుబాటులో ఉంటాయని హైదరాబాద్ జోన్ అధికారులు వెల్లడించారు. కోఠి నుంచి మొదటి బస్సు 6.16 గంటలకు, రాత్రి 27.27గంటలకు ఉంటుందని, అదేవిధంగా కొండాపూర్ నుంచి మొదటి బస్సు 5.06గంటలకు, 22.17గంటలకు, రాత్రి చివరి బస్